# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి బాబుతోనే సాధ్యం

## జయ్యవరపు శ్రీ రామమూర్తి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి తెలిపారు. మండలంలోని కె జగ్గవరం గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ఎన్డీయే కూటమి సూపర్ 6 మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే యువతకు 20 లక్షల ఉపాది అవకాశాలు లేదా నెలకు మూడు వేలు నిరుద్యోగ భృతి, స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు, ప్రతి రైతుకు ఏటా 20 వేలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 15 వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారని ఆయన తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, బిజెపి, బలపరిచిన పోలవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి చిర్రి బాల రాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు,బిజెపి, జనసేన పార్టీ బలపరిచిన టిడిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను జయ్యవరపు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జయ్యవరపు శ్రీనివాస రావు, లింగారెడ్డి నాగేశ్వరరావు, బొందలపాటి సత్యనారాయణ, నాగళ్ళ ప్రసాద్, భీమవరపు ప్రసాద్, పంతగాని సోమ రాజు,డోలా రామయ్య, పరసా బాలరాజు,బత్తుల నాగేశ్వరరావు, గంటా బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.


17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,2 మే 2024



# జగన్‌కు ఓటు - పథకాలు కొనసాగింపు

### చంద్రబాబు కూటమి మోసపు వాగ్దానాలు మరోసారి నమ్మొద్దు..

### నా పాలనలో మంచి జరిగిందని అనిపిస్తే రెండు ఓట్లు చొప్పున వేసి గెలిపించండి









**ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో వైయస్సార్సీపి అధినేత, సీఎంవైయస్.జగన్‌సుదీర్ఘంగాప్రసంగించారు. వైయస్.జగన్ ఏమన్నారంటే..ఏలూరు సిద్ధమా?.. ఎండాకాలం, ఎండలు తీవ్రంగా ఉన్నా కూడాఏమాత్రంఖాతరుచేయడం లేదు. చిక్కటి చిరునవ్వులతోనే ఆప్యాయతలు, ప్రేమానురాగాలుచూపిస్తున్నారు. ఆత్మీయతలను పంచిపెడుతున్నారు. మీ అందరి ఆప్యాయతలకు, ప్రేమానురాగాలకు నా ప్రతి అక్కకూ,చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ మీ అందరి ప్రేమానురాగాలకు మీ బిడ్డ రెండు చేతులూ జోడించిపేరుపేరునా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు.అందరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈరోజు జరుగుతున్నది కులాల మధ్య యుద్ధం కాదు. ఈరోజు జరుగుతున్నది రాష్ట్రంలో క్లాస్ వార్ జరుగుతోందని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోండి.ఈరోజుజరుగుతున్నఎన్నికలు, జరుగుతున్న సంఘర్షణ ఒక క్లాస్ వార్. పేదలు ఒకవైపు ఉన్నారు. పెత్తందార్లు మరోవైపున ఉండి ఈరోజు యుద్ధం జరుగుతోంది.

**పేదలకు పథకాలు అందాలా.. వద్దా.?**

ఈ యుద్ధంలో మన వైయస్సార్ సీపీ, మీ బిడ్డ జగన్ పేదల పక్షం అని చెప్పి సగర్వంగా తలెత్తుకుని చెబుతున్నాడు. నేనుపేదలు.. పేదలు అని ఎందుకు ఇంతగా అంటున్నానో, ఎందుకు వారి కోసం తపిస్తున్నానో వివరంగా కూడా చెబుతాను. మన రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులున్న కుటుంబాలు దాదాపుగా ఏకంగా 1.44 కోట్లు. అంటే మన జనాభాలో 90 శాతం దాదాపుగా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలే. మరి నేను అడుగుతున్నాను. వీరందరూ పేదలు కాదా? అని అడుగుతున్నాను.

**వీరందరికీ పథకాలు అందాలా? లేదా?**

ఇవాళ వార్షికాదాయం రూ.5 లక్షల దాకా ఉన్నా కూడా ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తున్నాం. ఈరోజు రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్న వాళు దాదాపుగా మన జనాభాలో 95 శాతం మందికి ఈరోజు ఆరోగ్యశ్రీ కార్డులున్నాయి. మరి నేను అడుగుతున్నాను. వీళ్లంతా కూడా పేదల జాబితాలోకి రారా అని అడుగుతున్నాను. మరి వీరందరికీ పథకాలు అందాలా? లేదా? రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు.. ఇంజనీరింగ్, డిగ్రీ, మెడిసిన్ చదువులు చదువుతున్న పిల్లలు ఈరోజు ఈ రాష్ట్రంలో 93 శాతం మందికి ఈరోజు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వాళ్లందరికీ కూడా అందుతోంది.

నేను అడుగుతున్నా ఏకంగా 93 శాతం మంది పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు విద్యాదీవెన, వసతి దీవెన అందుతుంటే మరి వీళ్లందరూ పేదలు కాదా? మరి వీరందరికీ పథకాలు అందాలా? లేదా? రాష్ట్రంలో పొదుపు సంఘాల్లో ఉన్న నా అక్కచెల్లెమ్మలు కోటీ 5 లక్షల మంది ఈరోజు పొదుపు సంఘాల్లో ఉన్నారు. మరి వీరంతా పేదలు కాదా? మరి వీరందరికీ పథకాలు అందాలా? లేదా? ఈ రాష్ట్రంలో పెన్షన్ తీసుకుంటున్న నా అవ్వాతాతలు, నా దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి అక్కలు, ఏకంగా 66 లక్షల మంది ఈరోజు పెన్షన్లు తీసుకుంటున్నారు. వీరితోపాటు రైతు భరోసా అండతో నిలబడిన నా అన్నలు మరో 55 లక్షల మంది నా రైతన్నలు ఉన్నారు. వీరు కాక మరో 60 లక్షల మంది అమ్మ ఒడి తీసుకుంటున్నారు. విద్యాదీవెన తీసుకుంటున్నారు. వసతి దీవెన తీసుకుంటున్నారు. వీరందరూ నా చెల్లెమ్మలు. ఆ తల్లులందరూ తీసుకుంటున్నారు. సున్నా వడ్డీ కింద, వైయస్సార్ ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం కింద అందుకుంటున్న వారు మరో కోటి మందికిపైగా ఉన్నారు. 31 లక్షల మంది నా అక్కచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ల పట్టాలిచ్చి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశాం. అందులో 22 లక్షల మంది నా అక్కచెల్లెమ్మలు ఇల్లు కూడా కట్టుకుంటున్నారు. ఇప్పుడు చెప్పండి. వీరందరూ పేదలు కాదా? అని అడుగుతున్నాను మీ అందరి సమక్షంలో. మరి వీరందరికీ పథకాలు అందాలా? లేదా?

**చదువుల కోసం చరిత్రలో లేని పథకాలు తెచ్చాం**-చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా, గత చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, పిల్లల చదువుల కోసం మీ జగనన్న పెట్టిన పథకాలు ఏమిటి అని ఒక్కసారి చూస్తే.. పిల్లల చదువుల కోసం ఆ తల్లులను ప్రోత్సహిస్తూ మొట్ట మొదటి సారిగా రాష్ట్రంలో ఎప్పుడూ జరగనట్టుగా, దేశంలో ఎక్కడా చూడనట్టుగా ఈ 59 నెలల పాలనలోనే పిల్లలను బడులకు పంపిస్తూ, తల్లులను ప్రోత్సహిస్తూ ఓ అమ్మ ఒడి తీసుకొచ్చింది ఈ జగన్ కాదా? అక్కచెల్లెమ్మల కుటుంబాలు సంతోషంగా ఉండాలని, నా అక్కచెల్లెమ్మల సాధికారత కోసం ఈరోజు ఓ అమ్మ ఒడి, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈసీబీ నేస్తం, అక్కచెల్లెమ్మల పేరిట ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు వాళ్ల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేశాం. అందులో 22 లక్షల ఇళ్ల నిర్మాణం. అక్కచెల్లెమ్మలకు రక్షణ కల్పిస్తూ.. ఈరోజు ఏ అక్కచెల్లెమ్మ కూడా ఎక్కడికి వెళ్లినా కూడా వారి ఫోన్లోనే దిశ యాప్. వాళ్ల గ్రామంలోనే వాళ్ల కోసమే ఒక మహిళ కానిస్టేబుల్ ఉన్నారని సీఎం జగన్ తెలిపారు.

**లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలు..**ఏరోజైనా మీ బిడ్డ పాలనకు ముందు ఎవరైనా మీ దగ్గరికి వచ్చి గవర్నమెంట్ ఇచ్చే డబ్బు లంచాలు లేకుండా, వివక్ష లేకుండా నేరుగా మీ చేతికే వస్తుందంటే మీలో ఎవరైనా నమ్మి ఉండేవాళ్లా? ఈరోజు ఈ 59 నెలల కాలంలో ఈరోజు రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా పోతోంది. ఎక్కడా లంచాలు లేవు. ఎక్కడా వివక్ష లేదు. ఇవి జరిగింది ఎప్పుడు అంటే మీ బిడ్డ పాలనలోనే కాదా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

**సామాజిక న్యాయానికి ఇదే అర్థం..**

ఇచ్చే రూ.2.70 లక్షల కోట్ల డీబీటీలో ఏకంగా 75 శాతం పైచిలుకు నేను నా..నా..నా.. అని పిలుచుకునే నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు అందింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 2.31 లక్షల ఉద్యోగాలు.. రాష్ట్రం మొత్తం ఏర్పడిన తర్వాత దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు అయితే, ఈ 59 నెలల కాలంలోనే మీ బిడ్డ ఇచ్చినది మరో రూ.2.31 లక్షల ఉద్యోగాలు. ఈ ఉద్యోగాల్లో 80 శాతం పైచిలుకు ఈరోజు నేను నా..నా..నా.. అని పిలుచుకునే నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు నా చెల్లెమ్మలు, నా తమ్ముళ్లే ఈరోజు కనిపిస్తున్నారంటే సామాజిక న్యాయానికి ఇది అర్థం కాదా?

**చంద్రబాబు హామీలు– మోసాలు ..**ఆయన ముఖ్యమైన హామీలంటూ ఇవాళ సూపర్ సిక్స్,సూపర్‌సెవెన్‌అంటున్నాడు. ఆరోజుల్లో ముఖ్యమైన హామీలన్నాడు. మరి ఆయన 2014లో ముఖ్యమైన హామీలంటూ ఆయన ఇచ్చిన పాంప్లెట్ లో ఇవన్నీ ఆయన చేశాడా? లేదా అన్నది మిమ్మల్నే అడుగుతాను మీరే సమాధానం చెప్పండి.రైతు రుణ మాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు. మరి రూ.87,612 కోట్ల రుణాల మాఫీ జరిగిందా? ముఖ్యమైన హామీలు.. రెండోది చదువుతాను. చదవమంటారా? పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తామన్నారు. రూ.14,205 కోట్లు పొదుపు సంఘాల రుణాలు ఒక్క రూపాయి అయినా జరిగిందా మాఫీ? ఈయన చెప్పిన హామీలు.. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25వేలుబ్యాంకుల్లో వేస్తామన్నాడు. నేను అడుగుతున్నాను.. మీ అందరినీ కూడా చంద్రబాబు పరిపాలన చేసిన ఆ 5 సంవత్సరాల్లో మీలో ఏ ఒక్కరిలో అయినా కూడా ఏ ఒక్కరికైనా కూడా కనీసం ఒక్క రూపాయి అయినా వేశాడా?

**బాబు హామీలను నమ్ముతారా...?**

పోనీ ప్రత్యేక హోదా ఇచ్చాడా? అదీ అమ్మేశాడు. మళ్లీ ఇవాళ ఏమంటున్నారు. మళ్లీ ఇదే ముగ్గురు, మళ్లీ ఇదే కూటమి, కొత్త మేనిఫెస్టో అంటూ మళ్లీ డ్రామాలు, మళ్లీ హిస్టరీ రిపీట్స్.. మళ్లీ సూపర్ సిక్స్ అంటున్నారు. సూపర్ సెవెన్ అంటున్నారు. నమ్ముతారా? ఇంటింటికీ కేజీ బంగారం ఇస్తామంటున్నారు. నమ్ముతారా? ఇంటింటికీ బెంజ్ కారు కొనిస్తామంటున్నారు. నమ్ముతారా? మరి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇలాంటి మోసగాళ్లతో, ఇలాంటి అబద్ధాలు చెప్పే వారితో యుద్ధం చేస్తున్నాం.వాలాంటీర్లు మళ్లీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, మన పిల్లల చదువులు, మన బడులు బాగుపడాలన్నా, మన వైద్యం, మనవ్యవసాయం మెరుగుపడాలన్నా, ఇవన్నీ జరగాలంటే ఏం చేయాలి? రెండు బటన్లు ఫ్యాను మీద నొక్కాలి. నొక్కి 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు, ఒక్కటి కూడా తగ్గేందుకు వీల్లేదు. సిద్ధమేనా అన్నారు సీఎం జగన్.ఇది మన గుర్తు. అన్నా ఇది మన గుర్తు. తమ్ముడూ ఇది మన గుర్తు. అక్కా ఇది మన గుర్తు. చెల్లీ ఇది మన గుర్తు. మంచి చేసిన ఈ ఫ్యాను ఎక్కడుండాలి? ఇంట్లోనే ఉండాలి. చెడుచేసిన సైకిల్ ఎక్కడుండాలి?ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎక్కడుండాలి? సింక్ లోనే ఉండాలి. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ బిడ్డ, మీ జగన్ పై ఉంచవలసిందిగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంచవలసిందిగా సవినయంగా మనవి చేసుకుంటూ ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ళ నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ని గెలిపించాలని సీఎం కోరారు. ఇంకా దెందులూరు ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి, నూజివీడు ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్పర్సన్ పిళ్ళం గోళ్ళ శ్రీలక్ష్మి, వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గంటా ప్రసాద్ రావు తదితరులు వాహనంపై సీఎంతో ఉన్నారు.

# హోం ఓటింగ్‌కు 914 మంది దరఖాస్తు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో 85 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం (హోం ఓటింగ్) కల్పించిన విషయం తెలిసిందే. దీనికి జిల్లా వ్యాప్తంగా 914 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. వీరిలో జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 85 ఏళ్లు నిండిన ఓటర్లు 503 మంది, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 411 మంది ఉన్నారని తెలిపారు. వీరికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఎన్నికల సిబ్బందితో కూడిన 55 బృందాలను కేటగిరీల వారీగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరు ఆయా రూట్లలో ఆయా నియోజకవర్గాల్లో ఈ నెల 3 నుంచి 7 వ తేదిలోగా రెండు విడతలుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా ఓటర్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వనున్నామని,వారు ఆ రోజుల్లో కచ్చితంగా ఓటుహక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కేటగిరిల వారిగా ఆయా నియోజకవర్గాల్లో హోం ఓటింగ్, 12-డి దరఖాస్తు చేసిన ఓటర్లు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉంగుటూరు నియోజకవర్గలో 85 + వయస్సు వారు 111 , దివ్యాంగులు 123 ఉండగా, దెందులూరు నియోజకవర్గలో 85+ వయస్సు వారు 60 , దివ్యాంగులు 32, ఏలూరు నియోజకవర్గలో 85 + వయస్సు వారు 66 , దివ్యాంగులు 48, పోలవరం నియోజకవర్గ%శీ%లో 85ం వయస్సు వారు 42 , దివ్యాంగులు 50, చింతలపూడి నియోజకవర్గలో 85 + వయస్సు వారు 62 , దివ్యాంగులు 58, నూజివీడు నియోజకవర్గలో 85 + వయస్సు వారు 77,దివ్యాంగులు32,కైకలూరు నియోజకవర్గలో 85 ం వారు, వయస్సు వారు 85+, దివ్యాంగులు 68 మంది ఉన్నారు.

## కార్మికులకు నూతన భవనం కట్టిస్తాను

### కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ లో, వేడే దినోత్సవంలో భాగంగా కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి అని, నేడు ప్రపంచం మొత్తం చేసుకునే పండుగ మే డే అని, ఎవరి మీద ఆధారపడకుండా కష్టంతో కుటుంబాలను నడుపుతూ, పిల్లలును ఉన్నత స్థాయికి పంపించే మీరు అందరు కూడా బాగుండాలని కోరారు, మీరు అందరు నాకు దగ్గర, నేను మీకు దగ్గర, మీకు ఎవరికీ ఏ కష్టం వచ్చిన తక్షణమే వస్తాను అని అన్నారు, ముఖ్యంగా కైకలూరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు డిఎన్ఆర్ మీ కార్మిక భవనం స్వలాభం కోసం కూల్చివేయడం చాలా దురదృష్టం అని, రేపు రాబోయే రోజులలో మన అందరి ప్రభుత్వం రాగానే, ఎక్కడ మీ భవనం కూలిచివేసారో అక్కడే నూతన భవనం కొత్త హంగులతో నిర్మించి మీకు అండగా వుంటాను అని, ఇంత దుర్మార్గపు ఎమ్మెల్యే రాష్ట్రంలో ఎక్కడ ఉండడు అని, తన ఆస్తులు పెంచుకోవడం కోసం, సన్న -చిన్న కారు వ్యాపారస్తులను బెదిరింపులు చేసి అర్ధరాత్రి పంచాయతీ దుకాణాలను కూల్చడం ఎంత దారుణం, మనం అధికారంలోకి రాగానే అక్కడ కూలిచిన ప్రతి ఒక్కటి తిరిగి నిర్మాణం చేస్తాం అని, అదేవిదంగా అక్కడ అన్ని ప్రముఖులు విగ్రహాలు ఏర్పాటు చేస్తాను అన్నారు,, వచ్చే ఎన్నికలలో మీరు అందరు ఎకతాటి పైన ఉండి ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలని, మీ బిడ్డ మీ శ్రీనివాస్ మీకు ఎప్పుడు అందుబాటులో వుంటాను హామీ ఇచ్చారు.

# శవ పంచనామా అనంతరం శవ పంచాయితీ

### ఫలించిన చర్చలు. చిన్నారులకు మూడో వంతు ఆస్తి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెం మండలం జగన్నాథపురం గ్రామంలో లక్కోజు శ్రావణి అనే మహిళ మామ చేతిలో మృతి చెందింది. గతనెల 28వ తేదీ ఆదివారం జగన్నాధపురం గ్రామానికి చెందిన లక్కోజు కేశవ ఆవేశంలో కోడలు శ్రావణిపై రోకలి బండతో దాడి చేయడంతో ఆమెసంఘటన స్థలంలోనే మృతి చెందింది. మృతురాలు శ్రావణి హత్య కేసులో మామ కేశవ, అత్త రత్నకుమారి, భర్త శ్రీనివాసు ఉన్నారంటూ శ్రావణి తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు లక్కోజు కేశవనంమాత్రమే అదుపులోకి తీసుకొని మిగిలిన వారిని అరెస్టు చేయలేదంటూ శ్రావణి బంధువులు ఆరోపించారు. మృతదేహాన్ని ఆదివారం శవపంచనామా నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా ఈరోజు శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. శ్రావణి తల్లిదండ్రులు నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు బంధువులు మృతదేహాన్ని జగన్నాధపురం తీసుకువెళ్లి శ్రావణి ఇంటి వద్ద టెంట్ వేసి నిరసన తెలియజేయడం మొదలుపెట్టారు. మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉండడం వారి విషయము, దోషులు బయట తిరుగుతున్నారు అంటూ చర్యలు తీసుకోవాలని నిరసన మొదలుపెట్టారు. వీరితోపాటు మృతురాలి ఆడపడుచు కనకదుర్గ, నాగబాబులను కూడా అదుపులోకి తీసుకుని విచారించాలని నిరసన తెలియజేయడం పెద్ద సమస్యగా మారింది.

ఈ క్రమంలో పోలీసులు చెప్పిన వివరాలకు మృతురాలు బంధువులు అంగీకరించకపోవడంతో కుల పెద్దలు, జగన్నాధపురం గ్రామ సర్పంచి మాజీ సర్పంచి ఉప సర్పంచ్లు అందరూ కలిసి సమస్యకు పరిష్కారం కోసం చర్చలు జరిపారు. కేశవ కుటుంబ సభ్యులు శ్రావణి పుట్టింటి కుటుంబ సభ్యులు అంగీకారంతో చిన్నారులకు కేశవ కుటుంబంలోని మొత్తం ఆస్తిలో మూడో వంతు భాగాన్ని ఇచ్చేందుకు ఇరువర్గాలు సమ్మతించడంతో నిరసన విరమించారు. మాజీ సర్పంచి ముత్యాల సత్యనారాయణ గురజాడ ఆనంద్ పలువురు పెద్దల సమక్షంలో జరిగిన ఈ ఒప్పందంలో పోలీసులు నమోదు చేసిన కేసు యధాతధిగా కొనసాగుతుందని చిన్నారులకు న్యాయం చేయాలని ఆలోచనతో ఓ పరిష్కారం చూపించాము అని పెద్దలు పాత్రికేయులకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఓ మహిళ మరణం.. చిన్నారులు అనాధలుగా మిగలడం... కుటుంబ పెద్ద జైలు పాలు.. ఆస్తుల పంపకాలు .. ఫలితంగా అల్లరి పాలు ఇవన్నీ క్షణికావేశంలో కేశవ చేసిన పనిని తీవ్రంగా పరిగణిస్తూనే చిన్నారులకు న్యాయం చేసామంటున్నారు పెద్దలు.

# సీఎం జగన్‌కి గిరిజనులు అండగా ఉండాలి

### ఎంబీసి కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న



**భీమవరం, మేజర్‌న్యూస్ :** భీమవరం గుడిపూడి గాంధీనగర్ ఏడవ వార్డు లో గిరిజన ఆత్మీయ సమావేశంలో ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న పాల్గొన్నారు. సీఎం జగనన్న సంక్షేమ పథకాలకు ఓటు వేయాలని, జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గ్రంధి శ్రీనివాస్ ని, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాల ని గెలిపించడానికి విధంగా మీరందరూ కృషి చేయాలని వీరన్న కోరారు, ఈ కార్యక్రమంలో బహుజన కులాల రాష్ట్ర నాయకులు చింతపల్లి గురు ప్రసాద్ , వాసర్ల ముత్యాలరావు, సాల అశోక్ కుమార్, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు. వాళ్ళ సమస్యల పరిష్కారానికి చర్చించారు.

# ప్రజల కోసం లగ్జరీ లైఫ్‌ని వదిలిన పవన్‌కు అండగా నిలుద్దాం

### బొలిశెట్టి శ్రీనివాస్‌కి మద్దతుగా సినీ నటుడు పృథ్వి






**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** కూటమి ప్రచారంలో సినీ నటుడు పృథ్వి పాల్గొన్నాడు. ప్రజల కోసం కొట్లాది రూపాయల ఆదాయం వదులుకుని లగ్జరీ లైఫ్ని వీడి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన పవన్ కు అంత అండగా నిలవాలని సినీ నటుడు పృద్వి కోరారు. తాడేపల్లిగూడెం పట్టణంలో కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ప్రచారంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ నటుడు పృథ్వి మాట్లాడుతూ పవన్ సినిమాల్లోనే కాదు ఆయన వ్యక్తిగతంగా కూడా హీరోనేనని వ్యక్తిగత విలువలు లేని వ్యక్తులు పవన్ ను విమర్శించడం తనను బాధిస్తుందన్నారు. సొంత ఇంట్లో వారికే న్యాయం చేయలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసం తాము పోటీలో నిలుస్తున్నామని కానీ వైసీపీ అభ్యర్థులు ప్రజల సొమ్ము దోచుకునేందుకు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెంవైసీపీ అభ్యర్థికొట్టుసత్యనారాయణ అడుగడుగునా అవినీతి తో ప్రజలను దోచుకున్నారన్నారు. ఆయన ఎవరి దగ్గర ఎంత సొమ్ము తీసుకున్నారో తమ దగ్గర ఆధారాలతో కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. అవసరమైతే ప్రతి చోట ఎల్ఈడి స్క్రీన్లు వేసి మరి కొట్టు బండారం బయటపడతానని హెచ్చరించారు. తనను ఎదుర్కొనేందుకు డమ్మీ బొలిశెట్టి శ్రీనివాసరావు తీసుకొచ్చి ప్రజాస్వామ్య ఎన్నికల్లో కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి విజయదొందిబి మోగిస్తుందని ప్రజల ఆస్తులకు తాము రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. ఐదవ నంబరు లో గ్లాసు గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థికి, కమలం గుర్తు ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి ప్రజలంతా తమకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## అలంపురంలో మంత్రి 'కొట్టు' ప్రచారం



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచారం బుధ వారం రాత్రి సాగింది. యువకులు మోటార్ సైకిళ్లు పై ర్యాలీగా ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో పలుచోట్ల మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తో పాటు ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందరరావులు ప్రచార రథం పై నిలబడి ముందుకు సాగారు. కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ అలంపురం పంచాయతీలో 80 లక్షల రూపాయలు నిధులు ఉన్నా గ్రామ ప్రజలకు పంచాయతీ పాలకవర్గం ఎటువంటి కనీస వసతులు కల్పించడం లేదని విమర్శించారు. ఈ గ్రామంలో ఒక దుర్మార్గుడు పంచాయతీని గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్ ను కీలుబొమ్మ చేసి ఆడిస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలు త్రాగే మంచినీళ్లను సైతం ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజలను పట్టిపీడిస్తున్నారని మండిపడ్డారు.

ఇక్కడ అరాచకాలపై ఫిర్యాదు చేయగా సర్పంచ్ చెక్ పవర్ ని కూడా రద్దుచేసి మళ్లీ పునరుద్ధరించడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని సామాజిక వర్గాల నుంచి 9 మందితో కమిటీ వేయడం జరిగిందని, ఆ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొట్టు సత్యనారాయణ విద్యార్థి చేశారు. ఈ ప్రచారంలో అలంపురం గ్రామ నాయకులతోపాటు పెంటపాడు మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గూడెంలో ఘనంగా మే డే వేడుకలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :**తాడేపల్లిగూడెం కపర్ది భవనంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. కపర్ది భవనంలో సీనియర్ నాయకులు పూడి సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేసారు. ప్రజానాట్యమండలి కళా కారులు పూడి వెంకటరావు విప్లవ గీతాలు ఆలపించారు. అనంతరం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరం లో కార్మికులు శ్రమ దోపిడి విముక్తి కోసం సమాన పనికి సమాన వేతనం కోసం, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం, 8 గంటల పని దినం కోసం, ఆనాడు పోరాటం చేసి 4వేలమంది ప్రాణ త్యాగం చేసి సంపాదించినా చట్టాలను మే డే దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్మికులు సంపాదించుకున్న చట్టాలను ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 4 కోడ్ లుగా విభజించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నాల్ని విరమించు కొకపోతే ఈ రెండు ప్రభుత్వాలను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు. సిపిఐ నాయకులు అల్లం రాము, వడ్డది మేరీ, నిమ్మకాయల కుమార్, బొమ్మిడి కృష్ణ, మీరిపో జాగ్రాజు, పూడి వెంకటరావు, పూడి సుబ్బారావు, కొత్తపల్లి వెంకటేశ్వరావు, ధిపతి వెంకటరావు, నత్త రమేష్, అల్లం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు



**పెనుగొండ,మేజర్న్యూస్:**మే డే జెండా ఆవిష్కరణలు పెనుగొండ సిపిఎం పార్టీ ఆఫీస్, గోంగూర తూము సెంటర్, స్థానిక బస్టాండ్ వద్ద జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్, రిక్షా కార్మికులు, సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, పులిదిండి రామారావు, నీలాపు ఆదినారాయణ, నాగిశెట్టి గంగారావు, శీలం ఏసు రాజమహేంద్రవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మంత్రి తానేటి వనిత





**ద్వారకా తిరుమల,మేజర్న్యూస్:** మండలంలోని వెంకట కృష్ణాపురం గ్రామం నుండి బుధవారం ఉదయంమనగోపాలపురం మన ఆడపడుచు ఎన్నికల ప్రచారర్యాలీప్రారంభించిన నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత అనంతరం రామన్నగూడెం, దేవినేని వారి గూడెం గ్రామల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందుగా వెంకటకృష్ణాపురం గ్రామంలో మహిళా కార్మికులతో మే డే వేడుకలు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో సుద్ద క్వారీ వద్ద చేతులు ఊపుతూ తానేటి వనితను క్వారీ లోకి ఆహ్వానించిన అక్కడ పని చేస్తున్న మహిళా కార్మికులుప్రచారానికి వచ్చిన వనితకు తమ డ్యాన్స్లతో, జయ జయ నినాదాలతో ఫుల్ జోష్ నింపారు. అడుగడుగునా హారతులు, పూలమాలలు, శాలువాలతో సత్కారం చేస్తూ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు.మిట్ట మధ్యాహ్నం అయినా.. మండుటెండలో కూడా ఘన స్వాగతం పలుకుతున్న ప్రతి ఒక్కరికి ఆమె మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చిన ఘనత మన జగనన్నకే దక్కుతుందని జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చింది.ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.తల్లి, చెల్లి, బాబాయ్, తమ్ముడు అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మన గుర్తు ఫ్యాన్ అమ్మ.. ఫ్యాన్ గుర్తుకే మీ ఓట్లు వేసి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలమ్మా అంటూ ర్యాలీ నిర్వహించిన హోంమంత్రి..సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు.జగనన్న పాలన చూసి ప్రతి ఒక్కరూ తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు.కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు.గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమా అందించారు.. మరోసారి జగనన్నను ఆశీర్వదించండి.. ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యండి.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న గోపాలపురం నియోజకవర్గ వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ఘనంగా మేడే వేడుకలు.




**నరసాపురం,మేజర్ న్యూస్:** పాలకవర్గాలు 44 లేబర్ చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుగుణంగా నాలుగు లేబర్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని కార్మిక నేతలు అన్నారు.మే డే పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని స్థానిక మీరా గ్రంధాలయ ప్రాంగణంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు పొన్నాడ రాము అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ మీరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సభకు హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కౌరు పెద్దరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులు కోసం పోరాడి, ప్రాణాలర్పించి ఎనిమిది గంటలు పని సాధించుకున్న రోజు మే డే అన్నారు.ప్రస్తుత పాలకవర్గాలు కార్మికులకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నాయని మండిపడ్డారు.దేశంలో సంపదంత కేవలం కొంతమంది దగ్గర మూలుగుతుంది.కష్టపడే కార్మికులు, కూలీలు అరకొర జీతాలతో వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారు అన్నారు.పనిగంటలు ఎనిమిది నుంచి 10,12 గంటల వరకు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కార్మికులు, కార్మిక సంఘాలు ఆ ప్రయత్నాన్ని తిప్పి కొడతాయని అన్నారు.అనంతరం కార్మికులు, హమాలీలు, అంగన్వాడీలు, కార్యకర్తలు అంబేద్కర్ సెంటర్ నుండి శివాలయం సెంటర్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మత్స్యకార సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్ నాయకులు రామలింగం, కే.బద్రి, ఎన్.కొండ పి.మల్లేశం, బి.అప్పారావు,పి.అప్పలనాయుడు, బి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణేశ్వరంలో తండ్రీ కొడుకుల ప్రచారం





**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు, మరొకపక్క ఆయన కుమారుడు ముదునూరి శ్రీకృష్ణంరాజుప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగినఈ కార్యక్రమంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరొకసారి అవకాశం ఇవ్వండి అని ప్రసాద్ రాజు చెబుతూ ఉండగా, తన తండ్రి చేసిన అభివృద్ధిని చూసి మరలా గెలిపించండి అంటూ కుమారుడు శ్రీకృష్ణంరాజు ప్రజలను వేడుకుంటున్నారు. తండ్రి కొడుకులు ఒకే గ్రామంలో తిరుగుతూ ఉండటంతో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. వైసీపీ క్యాడర్ ఎక్కువ మంది రావటంతో గ్రామంలో ప్రచారం చురుగ్గా కొనసాగింది.

## ఆర్టీసీ గ్యారేజ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు




**నరసాపురం, మేజర్ న్యూస్:**"కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డాయని, కార్మికులకు న్యాయపరమైన సలహాలు సూచనలు అవసరమైతే మండల న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తామని" బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు.బుధవారం మే డే సందర్భంగా ఆర్టీసీ గ్యారేజ్ లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నారిన శ్రీనివాసరావు, ఉచిత న్యాయవాదులు డి చాముండేశ్వరి, నక్కా ఆనందబాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ యస్ సుబ్బన్న రెడ్డి, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యమత్యంతో ఉండాలి

### వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు



**కైకలూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికులారా ఏకం కండి... ఐక్యమత్యాన్ని చాటండి... అన్న నినాదం మార్మోగిన రోజు మే డే యావత్ ప్రపంచం మే 1వ తేదీన కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం వెనుక పెద్ద చరిత్రే ఉంది. ఈ కార్మికుల పండుగను ఏ ఒక్క దేశానికో.. లేదా ఏ ఒక్క సంఘటనకో పరిమితం చేసే పరిస్థితి కాదు పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేక కార్మిక వర్గం నినదించిన రోజు మే డే. శ్రమ జీవన పురోగతిని శాసించేది.. నిర్దేశించేది శ్రామిక వర్గమని శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరు మండలం ఆటపాక లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్మిక యూనియన్ పతాక జెండా ఆవిష్కరణ చేసి యూనియన్ సభ్యులకు, అన్ని రంగాల్లో ఉన్న కార్మిక సోదరీ సోదరీమణులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడే సందర్భంగా స్వీట్లు అందించారు.ఈ కార్యక్రమం యూనియన్ అధ్యక్షులు కన్నా సాంబశివరావు, చొప్పాల రాము, సింగంశెట్టి రాము, కన్నా రమేష్, సిద్ధాబత్తుల శ్రీరామమూర్తి, కన్నా బాబు, పొన్నూరి జగన్, తోట నాని, వల్లారపు సుబ్రహ్మణ్యం, కశెట్టి పాము, కార్మిక సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం




**ఏలూరు,మేజర్న్యూస్:** మదర్ థెరిస్సా, అబ్దుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ఏలూరు ఆర్సిఎం పీఠాధిపతి పొలిమెర జయరావు ప్రోత్సాహంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్సి) డైరెక్టర్ రెవ. ఫాదర్ టి. ఇమ్మానుయేలు తెలిపారు.స్థానికప్రభుత్వఆసుపత్రి సమీపంలో,గ్లోబల్ మెడికల్స్ వారి సహకారంతోఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు.ఏలూరు ఆర్సిఎంపీఠం పరిధిలోఎన్నెన్నోసేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్న సోషల్ సర్వీస్ జ్సెంటర్ఈవేసవిలో, మండుటెండ ల్లో దాహార్తితో ఇబ్బంది పడే ప్రజలకోసం,నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారి కోసంఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఫాదర్ ఇమ్మానుయేల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ నాయకులు మేతర అజయ్,ఎస్ఎస్సిసిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

## నవరసపురంలో కొత్తపల్లి, బండారు, పొత్తూరి, కొవ్వలి ప్రచారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :**వేములదీవి వెస్ట్ కొత్త నవరసపురం గ్రామం లో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ,రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కొవ్వలి యతి రాజారామ్మోహన్ నాయుడు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్,బందెల రవీంద్ర, వర్ధనపు ప్రసాద్ ఓడుగు ఏసు, అందే దొరబాబు ఉంగరాల నాగరాజు కొండేటి చిన్నా నగా శ్రీను దెవిరెడ్డి రామచంద్రరావ వడ్డీ ఆదినారాయణ మైల నాగరాజు అలిశెట్టి ములస్వామి,ఉంగరాల శ్రీనివాస్ ఉంగరాల నాగేశ్వరావు,నంద్యాల హనుమంతు,వాతాడి ఉమ,ఈధా జోన్సి ఈ ద దేవానంద ఈద రశిపండు దీపాటి నాగేశ్వరరావు దండే ధన కుమార్ నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం



**భీమవరం,మేజర్న్యూస్:** మైక్రో అబ్జర్వర్ల నిశిత పరిశీలన ఎన్నికల నిర్వహణలో ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక విష్ణు కాలేజీ ఆడిటోరియం నందు సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే మైక్రో అబ్సర్వర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం. దీప, ఎల్.నిర్మల్ రాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శిక్షణా కార్యక్రమానికి హాజరైన సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల)కు ఎన్నికల నిర్వహణలో వారు నిర్వర్తించాల్సిన విధులను తెలియజేసి, పలు సూచనలు అందించారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా సూక్ష్మ దృష్టితో నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఎం.దీప, ఐఏఎస్, ఎల్.నిర్మల్ రాజ్, ఐఏఎస్ లను నియమించిందన్నారు. అలాగే సూక్ష్మ పరిశీలకులు కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బ్యాంకింగ్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే సూక్ష్మ పరిశీలకులుగా నియమించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు, రాజకీయ నేతల పరిచయాలు, సంబంధాలు, ప్రమేయం లేకుండా పోలింగ్ నిర్వహణను సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సి వుంటుందన్నారు.

జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజున విధులకు హాజరయ్యే మైక్రో అబ్జర్వర్లు నిర్భయంగా ఎలాంటి ఒత్తిడులకి లోను కాకుండా సమర్ధవంతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు హాజరమయ్యే లోపు పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబందించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికలను నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనేదే ధ్యేయం అన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్స్ విభాగం నోడల్ అధికారి కె.సి.హెచ్ అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దగ్గులూరులో వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం





### ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో దగ్గులూరు గ్రామం నందు వైసిపి పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు ఆయన భార్య మంగతాయారు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామం లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు,ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు,పెన్షన్లు అమ్మ ఓడి విద్యాదీవెన జగనన్న ఆసరా నవరత్నాలు వాలంటరీ సచివాలయం వ్యవస్థ స్థాపించి ఈ ప్రభుత్వం చాలా అద్భుతంగా పని చేస్తుందని,వచ్చే 2024 ఎన్నికలలో మేమందరం గోపన్న వెంటే ఉన్నామని పాలకొల్లు నియోజకవర్గం నుంచి గోపన్నని గెలిపించుకొని జగనన్నకి బహుమతిగా ఇద్దామని అన్నారు,ఈ కార్యక్రమం లో టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషు బాబు, మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్ , జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు , ఛాంబర్ అధ్యక్షులు గుమప్పు పెద్ది రాజు ,ప్రచారం కమిటీ చైర్మన్ యేసు రాజు , గ్రామ సర్పంచ్ విశ్వనాధం కనకభద్రం, రావి సర్వేశ్వరరావు ,విశ్వనాథం పేరయ్య , చల్ల విశనాధం కొడమంచిలి గోవింద్ , సిద్దని మల్లికార్జున రావు , అందే మల్లికార్జున రావు, కాగితం వెంకటేశ్వరావు ,కస కుమార్ , ద్దోడిపాట్ల వెంకటలక్ష్మి , చల్ల బసవ బాలాజీ , సర్పవరపు కోటేశ్వరరావు , సర్పవరపు ప్రసాద్, గ్రామ సర్పంచుల గ్రామ అధ్యక్షులు పాలకొల్లు టౌన్ వార్డ్ ఇన్చార్జిలు దేవస్థానంచైర్మన్ ను యూత్ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకుల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వైఎస్సార్ సీపీని గెలిపించాలి





**పెనుగొండ, మేజర్ న్యూస్:**ఎన్నికల వేళ చంద్రబాబు ఇస్తున్న బూటకపు హామీలను నమ్మి ఓటర్లు మోసపోవద్దని, విజ్ఞతతో ఓటు వేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు విజ్ఞప్తి చేశారు. ఆచంట గ్రామంలోని బాలంవారిపాలెం,కాపుల పాలెం , చినపేట, బొంతు వారిపాలెం, కోనపోతుగుంటలో విస్తృతంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అని అన్నారు.మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం.ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ మీద కూడా దుష్ప్రచారాలు చేయడం సరికాదు. అర్హతనే ప్రమాణికంగా తీసుకుని వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్రెడ్డిదే అన్నారు. ఇచ్చిన హామీలన్నీ తుచా తప్పకుండా అమలు చేసి చూపించిన జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా గెల వడం ద్వారా రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# అభ్యర్థుల ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ

### వ్యయ పరిశీలకులు మోహల్ అగర్వాల్



**నరసాపురం,మేజర్ న్యూస్:**ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఆర్థిక లావాదేవీలు, ఖర్చులుఇతర వ్యయాలపై నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యర్థులు రాజకీయ పార్టీలు నిబంధనలు కచ్చితంగా పాటించాలని వ్యయ పరిశీలకులు మోహల్ అగర్వాల్ తెలిపారు. బుధవారంనరసాపురం,ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు మోహన్ అగర్వాల్ నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయాని కి విచ్చేసి నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి, తగు సూచనలు చేశారు. నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయం లో సార్వత్రిక ఎన్నికలు 2024, పోటీలో నిలిచిన 11, మంది అభ్యర్థులు/ ఏజెంట్లు తో సమావేశ%శీ% నిర్వహించారు.అభ్యర్థులుఎన్నికలవ్యయాన్నిపరిశీలించారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు నగదు బట్వాడా బహుమతులు ఇతర వస్తువులు తరలింపు మద్యం రవాణా తదితర అంశాలపై నిరంతరంపర్యవేక్షణ చేయటం జరిగిందన్నారు. పార్టీలు గాని అభ్యర్థులు గాని అనధికారకంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయటానికి వీలులేదని అన్నారు. వారు చేసే ఆర్థిక లావాదేవీలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు కచ్చితంగా ఉంటాయని ఎన్నికల వ్యయ పరిశీలకులు మోహల్ అగర్వాల్ పేర్కొన్నారు.అన్నారు.ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి డా :ఎం అచ్యుత అంబరీష్ నియోజకవర్గ సహాయక వ్యయ పరిశీలకులు జోసెఫ్ పాల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు నోబుల్**

**కలిదిండి, మేజర్ న్యూస్ :** కలిదిండి మండలం సంతోషపురం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 10 మంది వైసీపీ నాయకులు, 10 మంది టిడిపి నాయకులు నోబుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరి వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెనకబడిన కుటుంబాలకు మేలు జరిగే విధంగా కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కొప్పర్రులో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలం లోని కొప్పర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు తణుకుల చరణ్ కత్తిమాండా విలియం , జనసేన పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలోచేరారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి, సరిపల్లి ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు, నల్లి జేమ్సుదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని మరింత బలోపేతం చేయాలి

## ఏ.ఐ.టి.యు.సి. నేతల పిలుపు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** కార్మిక సమస్యలు దేశ రాజకీయ అజెండా లోకి రావాలంటే కార్మికోద్యమాన్ని మరింత బలంగా రూపొందించాలని, నిరంతర పోరాటాలు సాగించాలని ఎఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపు ఇచ్చారు. మేడే సందర్భంగా ఏఐటీయూసీ తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత గణేష్ మిల్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ మేడపై జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ పాలక పక్షాల నేతలు వ్యక్తిగత దూషణలతో, కుల మత, ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను పక్కదారి%ల% పట్టిస్తున్నారని ,కార్మిక సమస్యలు చర్చకు రావడం లేదని డి. సోమసుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్ . ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ న్యాయవాది కే.మణిరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి లక్ష్మణరావు, ఏ .ఐ టి యు.సి. ఏరియా కమిటీ నాయకుడు మందలపర్తి హరీష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలిరాతి ఆదినారాయణ , ఏరియా కమిటీ గౌరవాధ్యక్షుడు బోడపాటి నాగేశ్వరరావు , కార్యనిర్వహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, ఏరియా కమిటీ కార్యదర్శి అత్తిలి బాబీ, మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మేళం నాగరాజు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడమంచిలి ముత్యం , అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్తిశెట్టి అప్పలరాజు, ఎస్.డబ్ల్యూ.సి. అండ్ ఆదర్ గోడౌన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మాదాసు సత్యనారాయణ , సి.డబ్ల్యూ.సి. గోడౌన్ లేబర్ యూనియన్ కార్యదర్శి గోకా నాగరాజు, తదితరులు మాట్లాడారు. ముందుగా ఏలూరు రోడ్డు లోని ఆటో స్టాండ్ నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ మేడే ర్యాలీ నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాలకు చెందిన వందలాది మంది కార్మికులు, మహిళా కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** గోపాలపురం నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థిగా మద్దిపాటి వెంకటరాజును రాజమండ్రి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా దగ్గుపాటి పురందేశ్వరిని మే 13వ తేదీ జరుగునున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ క్రమంలో ఇమ్మడి రత్నాజీ,కూరాకుల బుజ్జి, రేవూరి వెంకటేశ్వరరావు, వీసం నాగబాబు, గువ్వల నాగచంద్రం, చిలుకూరి హరిబాబు, పెద్దింటి త్రిమూర్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర



**పెదవేగి,మేజర్న్యూస్ :** రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి సకాలంలో బిల్లులు అందే విధంగా చూస్తామని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె హబీబ్ భాష అన్నారు. బుధవారం ఉదయం పెదవేగి మండలం లోని కొప్పాక (పిఎసిఎస్) పరిధి లోని పెదకడిమి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా సందర్శించి, ధాన్యం కొనుగోలు విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యం సాంపిల్స్,తేమ శాతాన్ని పరిశీలించినారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గన్నీ బ్యాగ్స్ కొరత ఉందని రైతులు తెలపగా, ఆ సమస్యను త్వరిత గతిన పరిష్కరిస్తా మని రైతులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో ఏలూరు ఏడీఏ, పెదవేగి ఏవో, ఆర్.బి.కె సిబ్బంది, పిఏసి స్ కార్యదర్శి సిహెచ్రమేష్,కొప్పాక సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన ట్రస్ట్‌కు లక్ష విరాళం



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి విజయవాడ పడమటి గ్రామానికి చెందిన పాతూరు నవీన్ దంపతులు బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ఆఫీసు వద్ద పాతూరు సాయితేజ పేరున రూ1 లక్ష 116 రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు విరాళ పత్రాన్ని స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ సూపరిండెంట్ రమణ రాజు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## రిటర్నింగ్ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి

**ఏలూరు /ఉంగుటూరు , మేజర్న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ఎస్‌కెఖాజావలి తెలిపారు.ఉంగుటూరునియోజకవర్గానికిసంబందించి నారాయణ పురంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మే 4,5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్నీ వినియోగించేందుకు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో సుమారు 1500 మంది ఉద్యోగులు సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఏపీవో



**కుక్కునూరు.మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలు గత నెల రోజులు నుండి పనులు ప్రారబించారు రోజు వారి తనిఖీ లో భాగంగా బుధ వారం నాడు కివ్వా క మారేడు బాకా గ్రామాల్లో తనికిల్లు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏపిఓ మాధవరావు మాట్లాడు తు ఉపాధి కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పని చేయాలి అని ప్రభుత్వం వారు ఇచ్చిన కొలతలు ప్రకారం ఒక మనిషి 2 మీటర్లు పొడవు అడుగు నరా వెడల్పు అడుగు లో తు పని చేసి నట్లు అయితే వారి కి రోజు కు 300 రూపాయలు కూలీ వస్తుంది అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ టీ ఏ వెంకట్‌పాలుగోన్నారు

# వేముల దీవిలో నాయుడు ప్రచారం



**నరసాపురంరూరల్,మేజర్న్యూస్:** మండలంలోని వేములదీవి వెస్ట్ గ్రామంలో ఎన్డీఏ కూటమి శాసనసభ పార్లమెంట్ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఎతురాజా రామ్మోహన్ నాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఈ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని, సామాన్యుడు బతకలేని స్థితిలో నిత్యవసర వస్తువుల ధరలు పై పనులు విధించారని అన్నారు.శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ,పార్లమెంట్ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మ లకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తీవ్రమైన వ్యాధుల

# కేటగిరి వారికి ఇళ్ల వద్దే పెన్షన్ పంపిణీ

**ఏలూరు,మేజర్న్యూస్:** పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బాగంగా ఏలూరు జిల్లాలో డిబిటి ద్వారా కవర్ చేయబడని(బ్యాంకు ఖాతాలేని) దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులు కేటగిరి కింద గుర్తించిన 64,338 మందికి బుధవారం 51,081 మందికి(80 శాతం) సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటివద్దనే పంపిణీ చేయడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఆర్. విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఏలూరు అర్బన్ లో అత్యధికంగా 4,171 మందికి 3,744(90శాతం) పంపిణీ చేశారు. నూజివీడు, పెదపాడు, జంగారెడ్డిగూడెం, దెందులూరు, పెదవేగి, ముసునూరు, జంగారెడ్డిగూడెం అర్బన్, ఆగిరిపల్లి, లింగపాలెం, ఉంగుటూరు, ముదినేపల్లి, నిడమర్రు మండలాల్లో 80 శాతం పైగా పంపిణీ కాగా ఏలూరు రూరల్, కైకలూరు, కొయ్యలగూడెం, భీమడోలు, కుక్కునూరు, చింతలపూడి, కామవరపుకోట, మండవల్లి, కలిదిండి, మండలాల్లో 75 శాతం పైగా పంపిణీ జరిగింది. ద్వారకాతిరుమల , నూజివీడు అర్బన్, టి. నర్సాపురం, వేలేరుపాడు, పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, చాట్రాయి, చింతలపూడి అర్బన్ మండలాల్లో 60 శాతం పైగా పంపిణీ జరిగింది. అదే విధంగా మిగిలిన 2,05,548 మందికి వారి ఆధార్ కార్డుకు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన ఖాతాకు పెన్షన్ సొమ్ము జమచేయబడుతుందన్నారు.

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే



**పెనుగొండ, మేజర్ న్యూస్:** సిఐటియు అనుబంధ సంఘాలైన అంగన్వాడి, ఆశ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పెనుగొండలో మేడే ప్రదర్శన నిర్వహించారు.బుధవారం పెనుగొండ పార్క్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ప్రదర్శన నిర్వహించి వాసంశెట్టి వీరన్న స్థూపం వద్ద జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కానూరు తులసి మేడే జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పాలకవర్గాలు కార్మికులకు వ్యతిరేకంగా 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర కోడ్స్ ను యజమానులకు అనుకూలంగా తీసుకురావడం దుర్మార్గమన్నారు. 8 గంటల పని విధానాన్ని 10 గంటలు పని విదానంగా తీసుకొచ్చే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిర్ర మహాలక్ష్మి, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొంబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మేడే వేడుకలు



**అగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో పరిధిలోని సి పి ఎం నాయకులు,కార్మికులు ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల పరిధినెక్కలం గొల్లగూడెంలో గల కుశలవ కంపెనీ ఆవరణలో, అడవినెక్కలం అంబేద్కర్ నగర్ వద్ద,నెక్కలం గొల్ల గూడెం సచివాలయం దగ్గర, నెక్కలం గొల్లగూడెం సుందరయ్య నగర్ మరియు ఆగిరిపల్లి మండలంలోని సి పి ఎం పార్టీ ఆఫీసు ప్రాంగణంలో మరియు ఆగిరిపల్లి సెంటర్లో, ఆగిరిపల్లి సబ్‌స్టేషన్ సెంటర్లో మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1886 చికాగో అమరవీరులు 8 గంటలపని దినం కోసం సాగించిన పోరాటాలు,వారి త్యాగాలు ఫలితంగా మేడేను, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్మిక వర్గంపై దాడి పెరిగింది ప్రపంచంలోనే అత్యధిక పని గంటలు చేస్తున్న దేశంగా భారతదేశ కార్మిక వర్గం రికార్డులకు ఎక్కింది మరోవైపు భారత దేశ కార్మికులు అత్యంత హీనమైన వేతనాలు పొందుతున్నారు. ఏలూరులోఅతి పెద్ద పరిశ్రమ కొన్ని వేలమంది ఉపాధి చూపించిన ఏలూరు జ్యూట్ మిల్లు మూతబడింది 4,000 మంది పనిచేస్తున్న పరిశ్రమ మూతబడిన ప్రభుత్వం దాన్ని తెరిపించేందుకు కనీస ప్రయత్నాలు చేయలేదు కార్మికులకు అరాకొర పరిహారం ఇచ్చి వదిలించుకుంటున్నారు అదే బాటలో కొత్తూరు జ్యూట్ మిల్లు కూడా మూసివేశారు.ఈ కార్యక్రమానికి ఆగిరిపల్లి మండల సిపిఎం కార్యదర్శిసాగిరి శివ నాగరాజు తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులను ఐక్యంగా పరిరక్షించుకోవాలి

## సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షురాలు వైట్ల ఉషారాణి



**పెనుగొండ,మేజర్న్యూస్:**మేడే సందర్భంగా ఆచంట ముత్యాలమ్మ చెర్వుగట్టు వద్ద గల భవన నిర్మాణ కార్మిక సంఘం భవనము నందు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూసల ఏడుకొండలు సి.ఐ.టి.యు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పంచాయితీ కార్యాలయం నుండి కొత్తూరు సెంటర్ మీదుగా ఆచంట కచేరీ సెంటర్ వరకూ కార్మికుల భారీ ర్యాలీ, ప్రదర్శన జరిగింది. కచేరీ సెంటర్ వద్ద కార్మికులు మానవహారం నిర్వహించారు. బహిరంగ సభకు అంగన్ వాడీ మండల నాయకురాలు ఎమ్.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఉషారాణి మాట్లాడుతూకార్మికులు,వేతన జీవుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం, ఉపాధి భద్రతకై ,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరుతూ 138 వ మేడే ను కార్మికలోకం దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటోందని అన్నారు.పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని, ఉపాధి భద్రత కోసం,కార్మిక చట్టాల పరిరక్షణ కోసం రాబోయే కాలంలో కార్మికలోకమంతా మరింతగా ఐఖ్య ఉద్యమాలు నిర్వహించే ఆవశ్యకత ఉందని అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా నాగాంజనేయులు, బొంతు శ్రీను, దుర్గాప్రసాద్,కలపర్తి నాగేశ్వరావ ు,గ్యాస్ యూనియన్ నాయకులు ఏడుకొండలు,బాలాజీ, హమాలీ వర్కర్స్ శ్రీనువాస్,రాధాకృష్ణ, అంగన్ వాడీ నాయకురాలు జి.శ్రీదేవి,కె.నాగలక్ష్మి,అరుణ, సరిత,తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని జిల్లా జడ్జి ఎస్కేఎస్ భాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి భాషా మాట్లాడుతూ కక్షిదారులకు ఎంతో ఉపయోగకరమైన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ సివిల్ జడ్జ్ ఎఎస్ సూర్య కిరణ్ శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఇ అన్నమని, ఫస్ట్ క్లాస్ ఎడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి అరుంధతి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దూలం వెంకట విజయకుమార్ ఉపాధ్యక్షులు కంకట శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మల్లిడి గీతారెడ్డి కోశాధికారి పి రత్నదీప్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ నారాయణస్వామి లైబ్రరీ సెక్రెటరీ ఎం శ్రీను బాబు కార్యవర్గ సభ్యులు రామకృష్ణకార్యవర్గసభ్యులు సీనియర్ న్యాయవాదులు శిరిగినీడి విజయకృష్ణ ముద్దన శ్రీనివాసరావు అరిటాకుల దశరథరామ్ డి ఎన్ వి ప్రసాద్ తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది న్యాయవాద గుమస్తాలు కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు

# 4,5 తేదీలలో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం



**దెందులూరు,మేజర్న్యూస్:**దెందులూరు నియోజక వర్గంలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి ఈనెల 4, 5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చెప్పారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం లో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారు లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి ఈ నెల4,5, తేదీలలో వట్లూరు లోని సర్ సి.ఆర్.ఆర్. మహిళా కళాశాల పీ.జీ.బ్లాక్ నందు ఏర్పాట్లు చేయడమైనదని, సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. దెందులూరు నియోజక వర్గంలో హోమ్ ఓటింగ్‌కు ఫారం 12 డి నందు దరఖాస్తు చేసిన వారికి ఈనెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు వారి ఇంటి వద్దే ఓటు వేసుకునే సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హోమ్ వోటింగ్ కు దరఖాస్తు చేసుకున్నవారు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి కలిగి ఉండాలన్నారు. హోమ్ వోటింగ్ విధానంలో సెక్టోరల్ ఆఫీస్, మైక్రో అబ్జర్వర్ , పోలింగ్ బూత్ అధికారి, ఆర్మ్డ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్ ఉంటారని, వోటింగ్ ప్లాటుఫారం ఏర్పాటుచేసి, వోటింగ్ విధానం పూర్తి సీక్రెట్ ఓటింగ్ గా జరిగేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

# ఇంటింటికి వైసీపీ మేనిఫెస్టో



**నర్సాపురం, మేజర్ న్యూస్:** స్థానిక 23వ వార్డులో కౌన్సిలర్ కావలి రామ సీత ఆధ్వర్యంలో వైసీపీ మేనిఫెస్టో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయబోయే పనులను, రాష్ట్ర అభివృద్ధికి సంబంధి ంచివివ రాలను రామ సీత ప్రజలకు వివరించారు. నర్సాపురం నియోజకవర్గంలో గడచిన ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టాభి,ప్రభా కర్,జకరయ్య,రంజిత్, బిఎస్ బాబురావు పాల్గొన్నారు.

# ఏపి అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యం

## నారాయణపురంలో జనసేన అభ్యర్థి ధర్మరాజుకు మద్దతుగా గారపాటి చౌదరి ప్రచారం



**ఉంగుటూరు,మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావటం ఖాయమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో ఉంగుటూరు అసెంబ్లీ జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజుతోపాటు ఎన్నికల ప్రచారంలో గారపాటి సీతారామాంజ నేయ చౌదరి పాల్గొని ధర్మరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఏపీలో బిజెపి, జనసేన, టిడిపి ఎన్డీఏ ప్రభుత్వం రావటం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందేందుకు డబుల్ ఇంజన్ సర్కార్ దోహదపడుతుందని అన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గారపాటి చౌదరి కోరారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు,మాజీఎమ్మెల్యేగన్ని వీరాంజనేయులుఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల నిర్వహణ సమన్వయకర్త వట్టి పవన్ కుమార్, నారాయణపురం సర్పంచ్ దిద్ల అలకనంద, బిజెపినేతధర్మారావుతోపాటు పెద్దసంఖ్యలోటీడీపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.